శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వ వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు ఎస్. విజయభారతి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్‌తో పాటు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న పలు వార్డులను సోమవారం ఆమె నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా రోగులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్యసేవలు ఎలా అందుతున్నాయి.. సక్రమంగా సేవలు అందిస్తున్నారా.. ఈ ఆస్పత్రిలో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అనంతరం ఆయుష్ శాఖలో కోవూరులోని కొత్తూరు రోడ్డులో నిరుపయోగంగా పడి ఉన్న ఆయుర్వేద వైద్యశాల నూతన భవనం ఏర్పాటు , తదితర అంశాలపై ఆయుష్ వైద్యులు డాక్టర్ గంగాధర్‌తో సమగ్రంగా చర్చించారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, వేద సంహిత , తదితరులు ఉన్నారు.

## జిఐఎస్ వెంటనే పూర్తిచేయాలి



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం** జిఐఎస్ సర్వే పను లు ఇంకా పూర్తి చేయలేదని, వెంటనే వాటిని పూర్తిచేయాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ ఆదేశించాడు. సోమ వారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజ నీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో విజయన్ టెలీకాన్ప రెన్స్ నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలోపు వరికుంటపాడు, కొండాపురం, జలదంకి, కలిగిరి, రాపూరు, ఓజిలి, కావలి రూరల్ సెక్షన్స్ వెంటనే పూర్తిచేయాలని ఆదేశాలుఇచ్చాడు. రాబోవు పదో తరగతి, ఇంటర్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల్లో నిరవధిక విద్యుత్‌ని అందించాలన్నాడు. ఎటువంటి ఎల్‌సిలు కూడా తీసుకొవద్దన్నాడు. 33కెవి, 11కెవి లైన్లలో పెట్రోలింగ్ పూర్తిచేయాలన్నాడు, డివిజన్లలో ఎటువంటి విద్యుత్ సరఫరాతోపాటు సమస్యలు లేకుండా చూడాలన్నాడు.

## స్పందనలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో పలు సమస్యలపై ఫిర్యాదు దారుల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనుమాన స్పంద, మిస్సింగ్ కేసులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సాంకేతికత ఆధారంగా త్వరితగతిన చేధించాలని ఆదేశించారు. ప్రేమ పేరుతో వంచించి పెళ్ళి చేసుకోకుండా మహిళలను మోసం చేసే ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందిన ఆదేశించారు. ఆన్‌లైన్‌లో పలు రకాల వ్యాపారాల పేరిట సులభంగా అధిక నగదు సంపాదించవచ్చని ఆశ చూపించి నగదు తీసుకొనే నకిలీ సంస్థల జోలికి వెళ్ళొద్దని, వాటి పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూ, స్థలం, ఆస్తి, గ్రామాల సరిహద్దులు, నకిలీ పత్రాలకు సంబంధించిన వివాదాలను అతి సన్నిత అంశాలను పరిగణించి శాంతిభద్రతలకు విఘాతం లేకుండా న్యాయపరమైన సూచనలతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ, ఇతర అధికారులు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నా జోలికి వస్తే మీ అంతు చూస్తా...ఎవరిని వదిలిపెట్టను !

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర హెచ్చరికలు



**కావలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** తన జోలికి వస్తే మీ అంతు చూస్తానని, ఎవరిని వదిలిపెట్టనని ఒక దినపత్రిక, ఛానల్ పోకడల్ని ఎండగడుతూ పరుషమైన పదజాలాలతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఈ పత్రిక సలహాదారు నుంచి క్రింది స్థాయి స్టింగర్ వరకు వదిలిపెట్టనని బీద ఉద్రేకంతో రెచ్చిపోతూ మాట్లాడారు. పత్రికలలో రాయలేని పదాలతో ఆయన పరుష పదజాలాలను వాడారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో సోమవారం రాత్రి టిడిపి ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి పరిచయ సభ జరిగింది. ఈ సభలో బీద రవిచంద్ర ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. లేనిపోని అభూతకల్పనలతో నిందలు వేస్తూ డబ్బులు తీసుకున్నాడంటూ రాస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ బీద కుటుంబానికి ఎంతో గౌరవం ఇచ్చిందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం 30 సంవత్సరాలుగా పాటుపడుతున్నానన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పది రూపాయలకు వడ్డీలు తెచ్చి తన చేతుల ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టానే తప్ప ఏ ఒక్కడి మోచేతి కింద నీరు తాగలేదన్నారు. పార్టీకి అండగా వున్నామన్నారు. ఏనాడు పదవుల కోసం పోటీ పడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తుంటే నిందలు వేస్తారా అని ఆగ్రహించారు. డబ్బులు తీసుకునే పరిస్థితి వస్తే రాజకీయాల నుంచి దూరమవుతానన్నారు. తెలుగుదేశం పార్టీలోకి ఎంతోమంది వస్తున్నారు, వెళ్తున్నారు అయినా తనకు కావాల్సింది పార్టీ అభివృద్ధి, కార్యకర్తల అభ్యున్నతేనని స్పష్టం చేశారు. 30 సంవత్సరాల పాటు తాను పడ్డ కష్టాన్ని సభ ముందుంచారు.

మాలేపాటి సుబ్బానాయుడు కృషి చెప్పుకోతగ్గది...కావలి నియోజకవర్గంలో ఇన్‌చార్జులు లేక, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అరాచకాలకు తట్టుకోలేక కార్యకర్తలు అవస్థలు పడుతున్న సమయంలో మాలేపాటి సుబ్బానాయుడు ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగిందన్నారు. ఆయన 30 నెలల ఇన్‌చార్జ్ పాలనలో పార్టీని పూర్వవైభవంలోకి తెచ్చి కార్యకర్తలకు, పార్టీకి అండగా వున్నారన్నారు. కుల సమీకరణ వల్ల కావ్య కృష్ణారెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో కూడా చాలాకాలం మల్లగుల్లాలు పడటం జరిగిందన్నారు. తప్పని పరిస్థితులలో కావ్య కృష్ణారెడ్డికి టిడిపి టికెట్ ఖరారు చేయాల్సి వచ్చిందన్నారు. మాలేపాటికి చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరుతుందన్నారు. కావలి నియోజకవర్గానికి ఇద్దరు డైనమిక్ నేతలు పార్టీని కాపాడతారన్నారు.

అతివిశ్వాసం తగదు...అందరు సమిష్టిగా కృషి చేయాలి...కావలి నియోజకవర్గంలో టిడిపి విజయఢంకా మోగిస్తుందన్న అతివిశ్వాసం వల్ల ఇబ్బందులు పడతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. సమన్వయంతో, ఆత్మవిశ్వాసంతో అందరం కలిసికట్టుగా పనిచేసి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కావలి నియోజకవర్గంలో సాగుతున్న అరాచక పాలనను తుదముట్టించేందుకు అందరం పాటుపడాలన్నారు. కావలి ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం, అమృత పథకం పైలాన్ విధ్వంసం తదితర వాటిని విస్మరించవద్దన్నారు. కసితో పనిచేసి టిడిపి జెండాను ఎగురవేయాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఈ సభలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి, పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎబియం సంస్థల అధిపతి జి.డి.డి.దివాకర్, పరిశీలకులు బొమ్మి సురేంద్ర, టిడిపి కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మాలేపాటి సుబ్బానాయుడు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న ట్రాన్స్‌ఫోర్టు లారీ

**మనుబోలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున డివైడర్‌ను మినీ ట్రాన్స్‌ఫోర్టు లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సుమారు వంద అడుగుల డివైడర్ ధ్వంసమైంది. ఇక్కడ బ్యాంకు ఎదురుగా డివైడర్ సర్వీసు రోడ్డు కోసం ఏర్పాటు చేశారు. సోమవారం తెల్లవారుజామున తమిళనాడు వెళ్తున్న ట్రాన్స్‌ఫోర్టు లారీ నిద్రపోయి డివైడర్ పైకి ఎక్కించివేయడంతో డివైడర్ ఇనుప రేకు పూర్తిగా విరిగిపోయి చిదరబందరగా మారింది. అయితే ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు తగలలేదు. ఈ సమాచారం అందుకున్న స్వర్ణ టోల్‌వేట్ సిబ్బంది ఆట్రాన్స్‌ఫోర్టు లారీని అదుపులోకి తీసుకున్నారు. డివైడర్‌కు జరిగిన నష్టాన్ని వాళ్ళ దగ్గర వసూళ్లు చేసే చర్చలు జరుగుతున్నాయి.

# గుమ్మలదిబ్బలో ఢిల్లీ సెంట్రల్ బృందం సభ్యులు



**కోవూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకడం, భోపాల్‌లోని ప్రయోగశాలలో ఈ వ్యాధి నిర్ధారణ కావడం విధితమే. ఈ మేరకు గత రెండు రోజులుగా పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికార సిబ్బంది 10 రెస్క్యూ టీమ్‌లు ఏర్పాటు చేసి ఈ గ్రామంలో ఉన్న కోళ్లను తీసుకుని వెళ్లి గొయ్యిలో ఖననం చేయడం విధితమే. ఈ మేరకు ఈ గ్రామాన్ని ఢిల్లీ సెంట్రల్ టీమ్ సభ్యులు డాక్టర్ స్మిత సంగల్, డాక్టర్ గునుమిత్ కౌర్, డాక్టర్ శ్రేయస్ శర్మలు నిశితంగా పరిశీలించారు. ముందుగా ఈ గ్రామంలో కోళ్లకు వ్యాధి సోకిన వెంకటేశ్వర్లు ఇంటిని సందర్శించి కోళ్ల ఎక్కడి నుంచి తెచ్చారో.. ఎప్పుడు వైరస్ సోకింది.. ప్రయోగశాలకు ఎప్పుడు తీసుకెళ్లారు అనే విషయాలపై ఆరా తీశారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఈ వ్యాధి కారణంగా ఎన్ని కోళ్ల మృతిచెందాయి.. ఎన్నికోళ్ల పశు సంవర్ధక శాఖ ఖననం చేశారు అనే విషయాలపై బృందం సభ్యులు నిశితంగా ఆరా తీశారు. ముఖ్యంగా ఈ వైరస్ సోకిన కోళ్లను ఎక్కడి నుంచి తీసుకుని వచ్చారు. ఎప్పుడు తీసుకుని వచ్చారు. అనేక విషయాలను కూడా వెంకటేశ్వర్లను ప్రశ్నించి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ బర్డ్ ఫ్లూ వానయధి ఈ గ్రామంలోనే ఉందా.. చుట్టుపక్కల గ్రామాలకు కూడా వ్యాపించిందా అనే విషయాలపై కూడా ఈ బృందం సభ్యులు నిశిత పరిశీలన చేపట్టారు. వైరస్ సోకిన తర్వాత పశు సంవర్ధక శాఖ ఏయే చర్యలు చేపట్టింది అనే విషయాలను కూడా సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యాధి సోకిన కోడిని భోపాల్ తీసుకెళ్లిన సంబంధిత పశు సంవర్ధక శాఖ సిబ్బందికి కూడా వీటీఎం టెస్ట్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. జిల్లా సర్వేలైన్స్ అధికారి డాక్టర్ భాస్కర్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మురళి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ ప్రీతి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# నక్కల కాలువ నిర్మాణాలను అడ్డుకున్న సోమిరెడ్డి



**వెంకటాచలం పిబ్రవరి 19 ప్రభాతవార్త** పేదల ఇళ్ల స్థలాలు రైతులకు మేలు జరిగే కార్యక్రమాలు నక్కల కాలువ నిర్మాణ పనులను అడ్డుకోవడం ఇళ్ల స్థలలపై కోర్టుకు వెళ్లడం సోమిరెడ్డి నైజంయని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మండల పరిదిలోని అనికేపల్లిలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు మంత్రి కాకాణి చేపట్టారు. అనంతరం మంత్రి కాకాణ గోవర్ధన్‌రెడ్డి మాట్లడుతూ గతంలో ఎన్నడులేని విదంగా అని కేపల్లి గ్రామ పంచాయతీలో32.86 కోట్లతో అనికేపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పేదవాడి ఇంటికి నేరుగా పెన్షన్ నడిపించామన్నారు. రాష్ట్ర చరిత్రలో నావల్ల మీ కుటుంబాలకు అభివృద్ధి జరిగి ఉంటే నాకు ఓటు వేయండి అనే ధైర్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓటు అడుగుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రములు జరుగుతుంటే మంచి రావడంతో సోమిరెడ్డి ఓర్వలేక అడ్డుకోవడం, కోర్టుకు వెళ్లడం పనిగాపెట్టుకున్నారని ఆరోపించారు. నక్కల కాలువ, 2.5, కోట్లతో, 19.54 కోట్లతో 10లక్షలతో ఎస్సీ, ఎస్టీ, స్మశాన వాటిక ఏర్పాటు చేశామన్నా రు. 25 లక్షలతో చేపల మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభచడం జరిగిందన్నారు. 450 మంది పేదల ఇళ్ల స్థలాలు సిమెంట్ రోడ్లు, అనికేపల్లి గ్రామాన్ని పూర్తి స్థాయిలో మౌళిక వసతులతో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈకార్యక్రములో తహశీల్దార్ ఎంపీడివో, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి కోడూరు ప్రదీప్ కుమార్‌రెడ్డి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య మత్స్య శాఖ అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి నుంచి వైసిపిలో చేరికలు** అనికేపల్లి గ్రామంలో పలువురు టిడిపి నుంచి వైయస్ఆర్‌సిలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో వైయస్ఆర్‌సిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి కాకాణి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన మంచి గుర్తింపు ఉంటుందని అందరికి సమానంగా ప్రదాన్యత ఇస్తామన్నారు. కలసికట్టుగా పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## అర్జీలు పునరావృత కాకుండా సక్రమంగా పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన) అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరినారాయణన్, డిఆర్ఓ లవన్న, జడ్పి సీఈవో కన్నమనాయుడు, డిపిఓ సుస్మిత ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అధికారులకు ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల నుండి వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి త్వరగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా సక్రమంగా పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలంజనేయులు, ఇరిగేషన్‌శాఖ ఎస్.ఐ కృష్ణమోహన్ విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, డిఈఓ రామారావు, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధఇకారి పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

# కొండబిట్రగుంటలో నూతన అన్నదాన సత్ర భవనాలు ప్రారంభం



**బిట్రగుంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థాన దిగువ భాగాన స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన సుమారు కోటి రూపాయలు విలువ చేసే అన్నదాన సత్ర నూతన భవనాలు, కార్యనిర్వహణాధికారి కార్యాలయ భవనాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండబిట్రగుంటలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి సరైన వసతులు లేక భవనాల కొరత తీవ్రంగా వుండేదని దీనిపై అమర ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలైన ప్రవాసాంధ్రులు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతుల్ని అడిగిన వెంటనే బచ్చు కృష్ణకుమార్ సోదరి స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోటి రూపాయలు నిధులు సమకూర్చారన్నారు. దీంతో విశాలమైన భవనాలు, కార్యనిర్వహణాధికారి కార్యాలయం అనతి కాలంలోనే ఆధునిక వసతులతో నిర్మించి దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించడం హర్షించదగ్గ విషయమన్నారు.

రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంలో విద్య, వైద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు అందజేసి నిర్మించడం అభినందనీయమన్నారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి గతంలో కంటే భక్తులు శనివారాలలో, పర్వదినాలలో సుదూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్నారని అటువంటి వారికి మౌలిక వసతులు కల్పించేందుకు ఛారిటబుల్ ట్రస్టులు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఇంకనూ దాతలు దేవస్థాన అభివృద్ధికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అనంతరం ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ కృష్ణకుమార్, సంధ్య దంపతులను బీద మస్తాన్‌రావు, ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాలలో భాగంగా జరిగిన హోమా పూజా కార్యక్రమాలలో వీరు పాల్గొని వేదపండితుల ఆశీర్వాదం పొందారు. దాత కృష్ణకుమార్ మాట్లాడుతూ అన్నదాన సత్రంలో అవసరమైన ఫర్నిచర్, టేబుల్స్ కూడా సమకూర్చేందుకు విరాళం ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామాల్యాద్రి, కావలి మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, వైసిపి నేతలు తుమ్మల రమణయ్యనాయుడు, పఠ్రి అంకులయ్య, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఆనందసాగర్, సాయిసేవకులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత అందరి బాధ్యత



**కోవూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** రహదారి భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని దీనికి ముగింపు అనేది ఉండదని రవాణా శాఖ ఉప కమిషనర్ చందర్ అన్నారు. కోవూరులోని లారీ యార్డ్ అసోసియేషన్‌లో 35వ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగు డివిజన్ల పరిధిలో నెల రోజుల పాటు రోడ్డు ప్రమాదాలు తదితర విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా డ్రైవర్లు అతివేగం, ఓవర్‌టేక్ కారణంగానే రోడ్డు ప్రదామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఈ రోడ్డు ప్రమాదాల కారణంగా 1.50 లక్షల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సగటున 8 వేల మంది మృత్యువాత పడుతూనే ఉన్నారన్నారు. నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా గత సంవత్సరం 498 మంది మృత్యువాత పడ్డారన్నారు. ప్రధానంగా లారీ డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటి దగ్గర తమ కుటుంబ సభ్యులు తమ కోసం వేచి ఉన్నారనే విషయాన్ని జ్ఞాపకం ఉంచుకుంటే సాధ్యమైనంత వరకు ఈ రహదారి ప్రమాదాలను నివారించవచ్చన్నారు. పలు చోట్ల కేవలం అవగాహన రాహిత్యం, డ్రైవింగ్‌పై అనుభవం లేని కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రవాణా శాఖ ద్వారా ప్రతి మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులను నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. నెల్లూరు జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి డ్రైవర్‌య కంకణం కట్టుకోవాల్సిన అవరం ఉందన్నారు. కావలి ఆర్టీవో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రోడునడ ప్రమాదాల శాతాన్ని ఘననీయంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిలో ప్రయాణించడం వలన ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అదేవిధంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కూడా ఈ రోడ్డు ప్రమదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వీటిపై కేంద్ర ప్రభుత్వం కూఆ ఖచ్చితమైన మార్గదర్శకాలను రూపొందించిందన్నారు. హెల్మెట్ లేకుండా సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం చేసే ద్విచక్ర వాహనచోదకులు ఒక వేళ ప్రమాదానికి గురైతే వారికి ఎటువంటి నష్టపరిహారం రాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్‌రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహదారుల భద్రతపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. లారీ అసోసియేషన్ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ ఇప్పటికే ఈ రవాణా రంగం ప్రభుత్వాలు తీసుకుంటూన్న అనేక కారణాలు మూలంగా కుదేలైందన్నారు. లారీ యాజమానులంతా డ్రైవర్లుగా మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నెల్లూరు ఇన్‌చార్జి ఆర్టీవో మురళీమోహన్, అసోసియేసన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, తదితరులు ప్రసంగించారు. అనంతరం ఇన్సూరెన్స్ శాఖ ద్వారా డ్రైవర్లందరికీ 3 లక్షల వరకు ఉచిత భీమా న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ కల్పించి ఆ బాండ్లను ముందుగా 10 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు బాలమురళి, స్వప్నిల్‌రెడ్డి, అసోసియేషన్ నేతలు, వైద్యులు ఉన్నారు.

## ఎన్‌వి కండ్రికలో వైద్యశిబిరం



**చేజర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** చేజర్ల మండలం నూతక్కి వారి కండ్రిక గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్నా నేపధ్యంలో సోమవారం ప్రభుత్వ వైద్యధికారులు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో జ్వరాలు ప్రబలు తున్నా సంగతి జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో వారి ఆదేశాల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. గ్రామంలో 196 ఇండ్లకు వెళ్లి కుటుంబసభ్యులు ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే గ్రామంలో బ్లీచింగ్ చల్లారు. దోమలకు ఫాగింగ్ స్ప్రే చేయించారు. వైద్యశిబిరంలో పాల్గోన్న వారందరికి మందులు ఉచితంగా అందజేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరాన్ని మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు వైద్యలు తెలిపారు.చేజర్ల తహసిల్దారు కె . గోపికృష్ణ,చిత్తలూరు పిహెచ్ వైద్యాధికారులు నవీన్, జ్యోతి, మలేరియా అధికారి నాగార్జున,సబ్‌యూనిట్ అధికారి ఆంజనేయవర్మ,వైద్యసిబ్బంది, పాల్గోన్నారు.

## గ్రామమంతా జనసేన వైపు



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** మండలంలోని నాగరాజుతోపు గ్రామంలోని వంద కుటుంబాలు కోవూరు నియోజకవర్గం కేర్ టేకర్ గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ జాతీయ మడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, ఆస్ట్రేలియా జనసేన కన్వీనర్ కలికొండ శశిధర్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, జనసైనికులు పెద్దఎత్తున జనసేన నేతలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులుగా కాకుమాని శ్రీకాంత్‌ను కోవూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షునిగా పానేటి లోకేష్‌లకు నియామక పత్రాలను అందించారు. అదే విధంగా పార్టీలో చేరిన వారికి జనసేన నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అజయ్‌కుమార్ మాట్లాడుతూ హరికుమార్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర పల్లెనిద్ర కార్యక్రమంతో నియోజకవర్గ ప్రజలతో పాటు మండల ప్రజలు జనసేన పార్టీలో చేరేందుకు మక్కువచూపుతున్నారన్నారు. ఒక గ్రామం మొత్తం జనసేన పార్టీలో చేరడంతోనే వైసీపీ పతనం ఆరంభం అయిందన్నారు. నిస్వార్ధ నాయకులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. వైసీపీ పాలనలో జర్నలిస్టులకు కూడా రక్షణ లేదన్నారు. ఆంధ్రజ్యోతి విలేకరిపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ప్రజా ప్రభుత్వం రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటపల్లిగూడూరు మండల గౌరవ అధ్యక్షులు కోసూరు నారాయణ, చిరంజీవి, యువతీ యువకులు వై.రవికుమార్, కే.కృష్ణారెడ్డి, మార్కెట్ సురేష్, జనసేన నేతలు భార్గవ్, సాయి, హరిగౌడ్, సీనియర్ నాయకులు గుండాల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవకు సలాం- ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 18 గ్రామ పంచాయతీల్లోని సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లను నెల్లూరు నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు. సోమవారం సాయంత్రం నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనంతో నిస్వార్ధంగా ప్రజాసేవ అందిస్తున్న వాలంటీర్లను సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర ప్రోత్స హకాలు ప్రశంస పత్రాలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వాలంటీర్ల ద్వారా గడపగడపకు అందిస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు అవసరమైన అన్ని అవసరాలను తీరుస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్లు అందరిని మన స్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. నెల్లూరు రూరల్ మండలంలో 255 మంది వాలంటీర్లకు సేవా అవార్డులు రావడం జరిగింది. ఇందులో 248 మంది వాలంటీర్లకు సేవామిత్ర, 5 మంది వాలంటీర్లకు సేవా రత్న, ఇద్దరు వాలంటీర్లకు సేవావజ్ర అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్‌కుమార్, రూరల్ మండలం జేసీఎస్ అధ్యక్షులు చేరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పుచ్చలపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రూరల్ మండలవైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ ఆకస్మిక తనిఖీ- నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పెర్నేటి



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త నెల్లూరు వెజిటేబుల్ మార్కెట్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మరియు వచ్చే వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలు లోపలికి అనుమతించవద్దని అదే విధంగా మార్కెట్‌లో ఉన్న షాపులు ముందర వారికి కేటాయించిన స్థలముకు మించి దారికి అడ్డంగా ఏర్పాటు చేసుకున్న వాటిని తొలగించాలని సిబ్బందికి మరియు వ్యాపారస్తులకు తెలియజేశారు. పక్కనే ఉన్న మార్కెట్‌లో ఉన్న షాపులు కూడా దారికి అడ్డంగా లేకుండా క్రమబద్దంగా ఏర్పాటు చేసుకుని అమ్ముకోవాలని దిశానిర్ధేశం చేశారు. అదే విధంగా నిసేధించిన ప్లాస్టిక్ కవర్లు విక్రయించకూడదని వ్యాపారస్తులకు తెలియజేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దృష్టికి కూడా తీసుకొని వెళ్లి పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలియజేశారు. అలాగే నవాబుపేట మార్కెట్ యార్డుని కూడా సందర్శించడం జరిగింది. అక్కడ నిర్మాణంలో ఉన్న 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము పనులు పరిశీలించి పనులలో ఎటువంటి నాణ్యత రాజీ లేకుండా పూర్తి చేసి ఈనెలాఖరులోగా అప్పగించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తద్వారా రైతులకు త్వరితగతిన గోదామును వినియోగంలోకి తీసుకురాగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, డైరక్టర్ తాటిపర్తి వెంకటేష్, మార్కెట్ సెక్రటరీ నవీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ చైతన్య వేదిక నిర్మాణానికి శంకుస్థాపన



**దుత్తలూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** దుత్తలూరు మండలం నర్రవాడ సమీపంలో గత యదువంశ బృందావం ఆవరణంలో యాదవ చైతన్య వేదిక నిర్మాణం శంకుస్థాపన ఘనంగా జరిగింది. జిల్లా, ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన, శ్రీకృష్ణ ఆరాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ నాయకులతో అక్కడ వచ్చిన యావన్మంది యువకులు సెల్ఫీలు దిగి సందడి చేశారు. పరిచయ కార్యక్రమంలో ప్రముఖులను శాలువాతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజధాని నిర్మాణం జరగలేదు కానీ, ఉదయగిరి ప్రాంతంలో యాదవ చైతన్య వేదిక నిర్మాణం జరగడం సంతోకరమన్నారు. కేవలం ఒక కులానికి, మతానికి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చైతన్యం రావాలన్నారు. విద్య, ఆర్ధిక, సామాజిక మార్పుల కోసం సరికొత్త మార్పులు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. నరవాడ వెళ్లే మార్గంలో హైవే పక్కనే రెండున్నర ఎకరాల భూమి దాదాపు మార్కెట్ వ్యాల్యూలో కోట్ల రూపాయలు దగ్గర ఉండగా తనయాదవ సామాజిక అభ్యున్నతి కోసం వారి సంక్షేమం కోసం ఆ స్థలాన్ని యాదవ భవన సముదాయానికి ఉచితంగా జడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు ఇవ్వడం చాలా గొప్పవిషయమన్నారు. ముఖ్యఅతిధులుగా రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదమస్తాన్‌రావు, బీసీవై పార్టీ వ్యవస్థాక అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్, బిజెపి జిల్లా నాయకులు భరత్‌కుమార్‌యాదవ్, చంచలబాబుయాదవ్, కరోనా కష్టకాలంలో మందు పంపిణీ చేసిన అనందయ్య, స్థలదాత ఉదయగిరి జడ్పిటిసి మోడి రామంజనేయులు, ఉదయగిరి బీసీవై పార్టీ ఇన్‌చార్జి తోడేందుల రమేష్, పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఏకలవ్య విద్యార్థులకు భూసారంపై అవగాహన



**కొడవలూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ పథకము పాఠశాలలో భూసార ఆరోగ్య పథకము క్రింద కొడవలూరు మండలం, చంద్రశేఖరపురంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ నందు సోమవారం విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, విశ్లేషణపై ఆత్మ పథకము ద్వారా అవగాహన కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ఎస్ లక్ష్మి నిర్మహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా ఆత్మప్రజెక్ట్ డైరెక్టర్ దొరసాని హాజరైనారు. ఈ సందర్భంగా వారు 6,7,8 విద్యార్థులతో భూసార ప్రముఖ్యత, పంట దిగుబడులు మరియు రైతు నుండి మట్టి నమూనాల సేకరణను ప్రయోగశాలలో విశ్లేషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ కె. కన్నయ్య, వ్యవసాయ అధికారులు జ్యోత్స్న, కళ్యాణి మరియు కృషి విజ్ఞాన కేంద్రం నుండి అనుష పాలోన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్వతహాగా మట్టి నమూనాలు సేకరించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూసారమునకు నత్రజని, భాస్వరము, పొటాష్ అవసరం అని పేర్కొన్నారు. సేంద్రీయ కర్బనము ప్రాముఖ్యతను, సూక్ష్మధాతు పోషకాలైన జింక్, ఇనుము, మెగ్నిషియం, బోరాన్, మాంగనీస్‌ల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిడిఎ (ఎఫ్‌టిసి) శివనారయణ, ఏకలవ్య ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విఎఎ నవీన్, సుజిత మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

## రైతులకు 9గంటలపాటు నిరంతరాయ విద్యుత్‌ను అందించాలి



నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ఎన్నికల సమయంలో భాగంగా 9గంటల పాటు కరెంటు ఇస్తామని ఇప్పుడు కేవలం 7గంటలు కూడా కరెంటు ఇవ్వడంలేదని, అదికూడా ఇష్టంవచ్చినప్పుడు ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో డి.ఆర్.ఓని కలిసి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు పగటిపూట 3ఫేస్ 9గంటలవిద్యుత్ సరఫరా అందించాలని వినతిపత్రం అందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 13వేల ఎకరాల నుండి 15వేల ఎకరాలలో వరిపంట వేసిఉన్నారు. ఆ వరిపంట వెన్నదశకు చేరుకుంది. అది కాపాడుకోవాలంటే 9గంటపాటు నిరంతర విద్యుత్‌ను అందించాలని, రైతులకు 9గంటల కరెంటు, నాలుగు రోజుల్లో ఇవ్వకుంటే నెల్లూరు రూరల్ నియోజకవర్గం రూతుల పక్షాన ఎలక్ట్రికల్ ఎస్.ఇ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టిడిపి నాయకులు మలినేని వేణునాయుడు, ఈశ్వరయ్య, రాపూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో నివాసాల వద్ద పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించండి



నెల్లూరుఅర్బన్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త నగరంలోని టిడ్కో ఇళ్లతోపాటూ అల్లీపురంలోని టిడో ్క ఇళ్ల వద్ద నేటికీ మౌళిక వసతులు, రక్షణ చర్యలు లేవని వీటిని వెంటనే పూర్తిచేయ్యాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఆయన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతుక గతంలో అల్లీపురం టిడ్కో నివాసాల వద్ద ఓ పాము మృత్యువాత పడిందని అక్కడ మౌళిక వసతులు లేవు అనేందుకు ఈ సంఘటనే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన లక్షలాది టిడ్కో ఇళ్లవద్ద కనీస సౌకర్యాలుకల్పించకుండా కేవలం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైకాపా వారు పట్టాల రిజిస్ట్రేషన్ నాటకాలకు తెరలేపారన్నారు. గతంలో కరెంటు మీటర్లు నేలపై ఉండటంతో విద్యుత్‌ఘాతానికి గురై ఓ బాలిక మృతిచెందిదని, ఇది మరువక ముందే వాటిని పంపిణీ చేయటం దారుణమన్నారు. ఇది ఇలా ఉండగా సైదాపురంలో అక్రమ మైనింగ్‌ను నిలుపుదల చేయమని తాము పోరాటాలు చేస్తే మైనింగ్ అధికారులు మాత్రం ఎండీఎల్‌లో రెన్యువల్స్‌ను నిలుపుదల చేయటం జరిగిందని, దీనితో చిన్న తరహా వ్యాపారస్తులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ కూరగాయల అమ్మకం



ఉలవపాడు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ఉలవపాడు రెవెన్యూ కార్యాలయం అవరణంలో ప్రతి సోమవారం నాడు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ స్థాయి విభాగం పకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీస్థాయి విభాగం, ప్రకృతి వ్యవసాయ విభాగం, ఆధ్వర్యంలో పండించిన కూరగాయలను అమ్మకం నిర్వహించారు. ఎలాంగి పురుగు మందులు లేకుండా కషాయాల ద్వారా ఈ కూరగాయియలను పండించామని కృష్ణారెడ్డి తెలిపారు. కాబట్టి ప్రజలందరూ కల్తీలేని కూరగాయలను ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో ఈ కూరగాయలు అమ్ముతారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు ప్రజలను కోరారు.

## ఉదయగిరిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**ఉదయగిరి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** ఉదయగిరి మండ ంలంలోని డిలార్ బావి వీధిలోని, షబ్బీ ర్‌కాలనీ , దేవలాలగడ్డ, తుఫాన్‌నగర్, పలు ప్రాంతాల్లో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు .ఉదయ గిరిలో నీటి సమస్య ఎక్కువగా ఉంటుందని తెలుసు కున్న ఆయన వేసవికాలంలో సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని, అవసరమైతే తన సొంతనిధులు వ్యచ్చించి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తామని హామీఇచ్చారు. మురు గుకాలువల సమస్యపై స్పందించిన ఆయన తగిన విధంగా నిధులు కేటాయించి శాశ్వత ప్రాతిపధికన మురుగు కాలువలను విశాలంగా మార్చి ఉదయగిరిలో మురుగు కాలువల సమస్యను తీర్చడానికి పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. ప్రజ లతో మమేకమై కొన్నిచోట్ల ఆయన మాటామంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆపరేట్ మెంబర్ గాజుల తాజుద్దీన్, మండల వైసీపీ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, దస్తగిరి అహ్మద్, మండల మెంబర్ సుబాని, ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన ఒక సువర్ణాధ్యాయం



సంగం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త రాష్ట్ర చరిత్రలో జగనన్న పాలన ఒక సువర్నాధ్యాయం అని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. మండలంలోని తలుపూరుపాడు గ్రామంలో జరిగిన విజయిభవ యాత్రలో ఆయన మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలింటరీ వ్యవస్థ ను ప్రవేశపెట్టి సంక్షేమపథకాలన్ని ప్రజల ఇండ్లకే చేరే విధంగా చేశారని ఆయన ప్రశంసించారు. నాడు, నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, సచివాలయాల నిర్మాణం, ఆర్‌బికెల నిర్మాణం, ఇలా అనేక అబివృద్ధి పథకాల సారథి జగనన్న అని ఆయన అబివర్ణించారు. 5 లక్షల రూపాయాల ఆరోగ్య కార్డును 25 లక్షల రూపాయాలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. నేడు ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వైపే వున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఉనికి కోసం విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా లక్షలాది మంది పేద ప్రజలకు ప్రతి మండలంలో ఇండ్ల స్థలాలు ఇచ్చి పెద్దఎత్తున ఇళ్లు కట్టించారు. ప్రజలందరు ఒక్కసారి ఆలోచించి రానున్న ఎన్నికలలో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, కంటా బత్తిన రఘునాదరెడ్డి, సీనియర్‌నాయకులు తుంగా దయాకర్‌రెడ్డి ,రావుల ప్రసాద్, తలుపూరుపాడు నాయకులు పాల్గోన్నారు. తలుపూరుపాడులో ఎమ్మెల్యేకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. దర్గాలో ప్రార్దనలు చేశారు. ఆలయంలో పూజలు నిర్వహించారు.

## గ్రీవెన్స్‌లో 7 అర్జీలు



ఉలవపాడు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ఉలపపాడు రెవెన్యూ కార్యాయంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 7అర్జీలు వచ్చాయని తహశీల్దార్ కె.రవిబాబు తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకం పేరు ఒకరికి, ఫోటో మరోకరిది భూమి అన్‌లైన్లో తదితర అర్జీలను వచ్చాయని ఆయన తెలిపారు. అలాగే చిల్లకాలవ పక్కన ఇద్దరు వ్యక్తులు రొయ్యల చెరువులు వేసి ఉన్నారని, దీంతో పక్కనే ఉన్న జామాయిల్, సపోట తోటలతో పాటు వరిపోలాలు ఎండిపోతున్నాయని కాబట్టి ఆ రొయ్యల చెరువును తొలగించాలని తహశీల్దార్‌కి, జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన తహశీల్దార్ ఈ విషయంపై వాచారణ జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించండి



**ఉలవపాడు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** ఆంధ్రప్రద ేశ్‌లోని జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన ముఖ్య మంత్రి సభలో నిరూపించబడిందని ఉలవపాడు జర్నలిస్టులు ఆరోపించారు. ఆదివారం రాప్తాడులో జరిగిన ముఖ్యమంత్రి సభలో ఆంధ్రజ్యోతి ఫో టోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరిమూక దాడి చేయడంపై వారిని ఖండిస్తూ ఉలవపాడు తహ శీల్దార్ కె.రవిబాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అలాగే భారత యువజన పార్టీ రాష్ట్ర సమన్వయసారధి మిరియం శ్రీనివాసులు కూడా ఒక ప్రకటనలో ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా లేక రాక్షస పాలనలో ఉన్నామా అర్ధంకావడం లేద న్నారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఫోటోగ్రాఫర్‌ని బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఫోన్లో పరామర్శించామని మిరియం శ్రీనివాసులు తెలిపారు.

## టిడిపిలో చేరిన కమ్మపాలెం వాసులు



బిట్రగుంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు దళితవాడకు చెందిన వైసిపి నేత 6వ వార్డు మెంబర్ పల్లెపాటి ఆనందరావుతో పాటు అతని అనుచరులు సోమవారం పులివెందుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చ్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.

## ఓటమి ఎరుగని వీరుడు ఛత్రపతి శివాజీ

**కావలి రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** ఓటమి ఎరుగని వీరుడు ఛత్రపతి శివాజీ అని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పసుపులేటి సుధాకర్ ఆదేశాలతో సోమవారం కావలి ట్రంకు రోడ్డు లోని శివాజీ సెంటర్ వద్ద వున్న ఆయన విగ్రహానికి పసుపులేటి టీం సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి శివాజీ అని యువత ఆయన జీవిత చరిత్రను తెలుసుకుని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్థిక సాయం చేసిన గుండ్లపల్లి మురళీయాదవ్




**కావలి రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** దివ్యాంగులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా వుంటుందని టిడిపి నాయకులు, కావ్య యువసేన పట్టణ అధ్యక్షులు గుండ్లపల్లి మురళీయాదవ్ తెలిపారు. కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టిడిపి విభిన్న ప్రతిభావంతుల జోనల్ పరిశీల కులు మొగిలి కల్లయ్యతో కలిసి ఆయన సోమవారం సందర్శించారు. కాలనీ అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి మండవ వెంకట్రావును కలిసి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మీ సమస్యలు కావలి నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి సెక్టోరియల్ అధికారుల నియమించిన వారు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన ఉందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారులుగా నియమించిన వారందరికీ ఈవీఎంలపై సోమవారం అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సెక్టోరియల్ అధికారి వారివారి పరిధిలో ఈవీఎంలకు సంబందించి పూర్తిగా అవగాహన చేసుకోవడమే కాకుండా ఎన్నికల నియమావళిని పూర్తిస్థాయిలో సమగ్రంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఎంరికి కేటాయించిన విధులు, బాధ్యతలను పూర్తిస్థాయిలో అమలు పరిచేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంలలో ఏ విధంగా లాక్ చేయాలి.. వాటిని ఏ విధంగా సీల్ వేయాలి అనే విషయాలతో పాటు మాక్ పోలింగ్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు జమీర్, మధుసూదన్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సుధా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## కళాకారులకు పెన్షన్ రూ. 5 వేలకు పెంచాలి




**కోవూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** కళాకారులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌ను రూ. 5 వేలకు పెంచాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి టి. శ్రీనివాసులు పేర్కొన్నారు. కోవూరులోని మందబయలు సెంటర్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు డప్పు వైద్యాలతో ఈ సంఘం నేతలు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య సమస్యలపై అక్షరాస్యత, అనేక ఉత్సవాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో డప్పు కళాకారులు ఉంటున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించే రూ. 3 వేలు పింఛన్ చాలక అనేక ఇబ్బందులుకు గురవుతున్నారన్నారు. తెలంగాణలో కళాకారులకు రూ. 5 వేలు పింఛన్ ఇస్తున్నారని, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా పింఛన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. డప్పు కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలను ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నట్య మండలి జిల్లా నాయకులు జి. శేషయ్య, చిన్నమ్మ, బుజ్జయ్య, వెంకయ్య, చెంచయ్య, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## సీపీఆర్ సేవలపై డ్రైవర్లకు అవగాహన



కోవూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లకు హఠాత్తుగా గుండె పోటు వస్తే ఆ సమయంలో ఆ వ్యక్తికి చేయవలసిన సీపీఆర్ సేవలపై ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసులు డ్రైవర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని లారీ యార్డ్ అసోసియేషన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గుండె పోటు వచ్చిన వ్యక్తికి సీపీఆర్ సేవలను ఏ విధంగా చేయాలో ఉదాహరణ పూర్వకంగా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సినిమాలో చూపించిన విధంగా కాకుండా రెండు చేతులను మడతపెట్టి గుండెపై ఒ నిమిషానికి 120 సార్లు మర్దన చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ విధమైన చర్యల వలన కొంతమేర వ్యక్తి ఉపశమనం కలిగే పరిస్థితి కూడా ఉంటుందన్నారు. ఆ దిశగా డ్రైవర్లు అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ఎంకే రెడ్డి, తదితరులతో పాటు ఉప రవాణా కమిషనర్ చందర్, కావలి ఆర్టీవో సుధాకర్‌రెడ్డి, నెల్లూరు ఇన్‌చార్జి ఆర్టీవో మురళీమోహన్, లారీ యార్డ్ అసపోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్నారెడ్డి, నారాయణ, ఆంధ్రప్రదేశ్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్‌రావుతో పాటు ఖాదర్, అసోసియేషన్ నేతలు ఉన్నారు.

## కరంటోళ్ళుకూడా అన్యాయం చేస్తే రైతులెవరికి చెప్పుకోవాలి



**జలదంకి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** సోమశిల జలాల విషయంలో జలదంకి మండలానికి తీరని అన్యాయం జరిగింది. వ్యవసాయ విద్యుత్‌వేళల్లోకూడా కుదింపు విధిస్తే రైతన్నల దయనీయ స్థితి చెప్పతరమా ఇకవారి గోడు ఎవరికి చెప్పుకోవాలి ఇది అన్యాయం వెంటనే విద్యుత్ పూర్తిస్థాయిలో సరఫరాచేసి ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం దీనిని నిరసిస్తు ఆయన ఆద్వర్యంలో మండలపార్టీ నాయకగణం ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎఇ కృష్ణమోహన్‌కు కలిశారు. వినతిపత్రం అందజేశారు. విద్యుత్ వేళల్లోకోత సరికాదని తెలియజేశారు. రైతల కడగండ్లను గూర్చి వివరించారు. ఈసందర్భంగ మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతు సోమశిల నీరు పూర్తి స్థాయిలో సరఫర చేయడంలో సంబందిత అదికారుల విఫలమైన తరణంలో అన్నదాతలు బోర్లుకింద ఆరుతడుల పద్దతిలో పైర్లను పక్వానికి తెచ్చుకున్నారని అన్నారు. అయితే 9గంటల కరెంటు సరఫరాలో వారంనుంచి కోతవిదించి ఏడుగంటలే అందిస్తుండడంతో కరంటు కష్టాలు వారిని వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అదికూడా క్రమపద్దతి కాకుండ అంచలంచెలుగ అస్తవ్యస్తంగ అయివుండి వారు బావురు మనడం కలచివేస్తుందని అన్నారు. ఇది సరైన చర్యకాదని వెంటనే కోతకు స్వస్తిచెప్పి పూర్తిస్థాయిలో విరామంలేని కరంటును కొనసాగించేలా జిల్లా ఉన్నతాదికారులు పాలకులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నేతలు పూనూరు భాస్కర్‌రెడ్డి, మాదిరెడ్డిసుబ్బారెడ్డి, కంచర్ల వినోద్‌నాయుడు, పచ్చాపెంచల్‌నాయుడు, ఏగూరిరఘు, వెంకటేశ్వ రరెడ్డి, పాల్గొన్నారు.

## రాప్తాడులో మీడియా ప్రతినిదిపై దాడి అమానుషం

**జలదంకి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి మూలస్థంబమైన మీడియాను టార్గెట్‌చేసి వైసిపి ప్రభుత్వం దాడులు చేయిస్తుందని మండల తెలుగుదేశంపార్టీ ఆరోపించింది. సోమవారం ఆపార్టీ మండల అద్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, నేతలు పూనూరు భాస్కర్‌రెడ్డి, కంచర్ల వినోద్‌నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, పచ్చాపెంచల్‌నాయుడు, తదితరులు జలదంకిలో మీడియాతో మాట్లాడుతు ఆదివారం రాప్తాడులో ఆంద్రజ్యోతి దినపత్రిక ఫోటో గ్రాఫర్ కృష్ణపైదాడిని ఖండించారు. ఏసమావేశం అయినా, పార్టీల సభలకైన హాజరై కవరేజ్ ఇవ్వడం జర్నలిస్టుల విదని ఆక్రమంలోనే నిన్న రాప్తాడులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్దం సభకు ఫోటో గ్రాఫర్ వెళ్ళాడని వారు తెలిపారు. అయితే అల్లరిమూకలు ఆవిలేఖరిని తీవ్రంగ కొట్టి గాయపరచడం దుర్మార్గమైన చర్యగ వారు అభివర్ణించారు. జగన్‌మోహన్‌రెడ్డి అదికారం లోకివచ్చిన తర్వాత జర్నలిస్టులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని వారు ఆరోపించారు. వైకాపా పాలనావైఫల్యాలను ఆపార్టీ నేతల అవినీతిని వెలికి తీస్తున్న వారిపై కక్షసాదింపు చర్యలకు దిగడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. రాప్తాడు ఘటనలో నిందితులపై వెంటనే చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు.

## వివాహారిసెప్షన్‌కి హాజరైన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



సీతారామపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త మండలకేంద్రమైన సీతారామపురంలో వైసిపి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు వేదవతుల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డిలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వైసిపి యువనాయకుడి వివాహ రిసెప్షన్ వేడుకలకు బందువు లు, మిత్రులు, నాయకులు భారీగా వచ్చి వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.సి అల్లూరు రాజు, గండిపాళెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్‌నాయుడు, నాయకులు రమణారెడ్డి, మాచిరాజు వెంకటేశ్వర్లు, కప్పా ప్రదీప్, కప్పా సురేంద్ర, వేనాటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓ పత్రిక కెమెరామెన్‌పై దాడిని ఖండించిన టిడిపి నేతలు

**బిట్రగుంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** బోగోలులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం అనంతపురం జిల్లాలోని రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో ఓ పత్రిక కెమెరామెన్‌పై దాడి చేయడాన్ని ఖండిస్తూ టిడిపి నేతలు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన నినాదాలు చేశారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని నేతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మూలస్తంభాలైన జర్నలిస్టులపై వైసిపి నాయకులు దాడి చేయడం దారుణమని తెలిపారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి చర్యలు




**సైదాపురం, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** మండలంలోని రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ టి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృషికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా భూ సమస్యలు, రహదారి సమస్యలు, తాగునీటి సమస్యలు ఏవైనా ఉంటే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలో 49పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.

## నేడు గురవిందపూడి గ్రామానికి మంత్రి రాక

**మనుబోలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** మండలంలోని గురివిందపూడి గ్రామానికి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రానున్నారు. ఆ గ్రామ వైఎస్సార్‌సీపీ నేత తనుకూరు కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ వైస్ చైర్మన్ మన్నెమాల సుధీర్‌రెడ్డి, సర్పంచ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. ఈ నేపథ్యంలో వైకాపా నేత మన్నెమాల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి అయ్యాయి. గ్రామంలో ఆరు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మనుబోలులో సర్వే బృందాలు

**మనుబోలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో సోమవారం అక్కడక్కడ సర్వే బృందాలు ప్రజల దగ్గర అభిప్రాయ సేకరణ మొదలు పెట్టారు. ఈ కొత్త వ్యక్తులు నేరుగా పలువురి నివాసాలకు వెళ్లి సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని పలువురు మహిళలను, రైతులను, వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. కొందరు నేరుగా సర్వేపల్లి ఏ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేస్తారని అడగడం గమనార్హం. ఉన్నపలంగా కొత్త వ్యక్తులు వచ్చి ఏ పార్టీకి వేస్తారని ప్రశ్నించడంతో చాలా మంది ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సర్వే చేసిన అభ్యర్థులను కొందరు నిలదీయగా తాము యూట్యూబ్ ఛానెల్ నుండి వచ్చామని చెప్పడం కనిపించింది. వీళ్ళు బహిరంగంగానే జనాలను ఓటెవ్వరికి వేస్తారని అడగడం కొందరికి చెప్పడానికి ఇబ్బందిగా మారింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే సర్వే బృందాలు గ్రామాల్లో సంచరిస్తున్నాయి. చాలా మంది తెలివిగా తాము వేసే పార్టీ చెప్పడం ఉల్టా చెప్పడం కనిపించింది. సర్వే బృందాలను పసిగట్టి జనాలు తెలివిగా వారికి తమ మనసులో మాట చెప్పకుండా బురిడి కొట్టించారు. నేరుగా ఓటెవ్వరికి వేస్తామని చెప్తే చిక్కులు అని తెలుసుకుని కొందరు బ్యాలెన్స్‌గా సమాధానం చెప్పడం కనిపించింది.

## జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు



**నెల్లూరు, ఫిబ్రవరి19 ప్రభాతవార్త-విద్య** ముఖ్యమంత్రి సభలో ఓ ఫోటోజర్నలిస్టుపై వైకాపా మూకలు దాడికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని దీనిని తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జర్నలిస్టులపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ధర్నాందోళణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మంచి వినకు, మంచి మాట్లాడకు, మంచి చూడకు అనేది రా ష్ట్రంలో వైకాపా సిద్దాంతంగా మారిపోయిందన్నారు. వాలంటీర్ వ్యవస్థపై ప్రశ్నించినందుకు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై క్రిమినల్ కేసుసులు నమోదు చేశారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం శక్తి వంచన లేకుండా పోరాడేది మీడియానేనని, అటువంటి మీడియా ప్రతినిధులపై నిన్న సభలో జరిగిన దాడి హేయమన్నారు. ఇది పూర్తిగా కక్ష్యపూరిత రాజకీయాలను ప్రోత్సహించటమేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందో లేదో కూడా అర్థం కావటం లేదన్నారు. ఇటువంటి దాడులు, రామణకాండలు వైకాపా ప్రభుత్వానికి, పోలీసులకు కనపడవని, అదే ప్రభుత్వానికి వ్యతిరేకంగా గానీ, లేదా ప్రభుత్వ చర్యల్లో లోపాలను ఎత్త చూపితే మాత్రం యుద్ద ప్రాధిపదికన అరెస్టులు, దౌర్జన్యాలు జరుగుతాయన్నారు. జర్నలిస్టులపై దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన రౌడీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయ్యాలని, అలాగే బాధిత కుటుంబానికి ఆదుకోవాలన్నారు. వీరిని న్యాయం జరిగేవరకు పోరాటాలను ఆపమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కృష్ణవేణి, వీర మహిలలు రేణుక, హసీనా, నిర్మల, నాయకులు ప్రశాంత్‌గౌడ్, వర్షన్, షాజహాన్, మౌనీష్, హేమచంద్ర, కేశవ, శ్రీను, బన్నీ, వర, కాపుసంక్షేమశాఖ అధ్యక్షులు సుధామాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులమీద దాడులు చేసిన వారిన కఠినంగా శిక్షించాలి



ఉదయగిరి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని మూడు రహదారుల కూడలిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల్‌బాబుయాదవ్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడులో జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సభలో కవరేజ్‌కు వెళ్లిన ఒక చానల్‌కు సంబంధించిన విలేకర్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలు గూండాల్లా ప్రవర్తించి అతినిని విచక్షణా రహితంగా కొట్టడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతికా స్వేచ్ఛను హరించడమేనని , రాక్షసపాలన ప్రజలమీద చూపిస్తున్న జగన్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జగన్ ప్రభుత్వానికి అనుకూలమైన చానల్స్ వ్యతిరేకంగా వార్తలు రాసినా ఎప్పుడూ కూడా పత్రికా స్వేచ్ఛను హరించే విదంగా చేయలేదని, కానీ జగన్ ప్రభుత్వంలో ఒక విలేకర్‌పై భౌతిక దారులకు పాల్పడి ఈ విధంగా హింసించడం దారుణమన్నారు. వెంటనే విలేకర్ మీద దాడులు నిర్వహించిన వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నింధితులను వెంటనే అరెస్టు చేయకపోతే కోర్టుకైనా వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్నయాదవ్, జల్సా యాదవ్, దుత్తలూరు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పార్లమెంట్ స్థానాలు బీసీలకు కల్పించాలి

**ఉదయగిరి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని చంచల్‌బాబు యాదవ్ అతిధిగృహంలో ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ పత్రికా ప్రకటన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో బిసిలకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని నెల్లూరు పార్లమెంట్ మెంబర్లుగా రెండు బీసీ స్థానాలు తెలుగుదేశం పార్టీ అధి ష్టానం కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అత్యధిక ఓటు బ్యాంక్‌గా ఉన్న బీసీలు అన్ని రకాలుగా నష్టపోతున్నారని, అధికారం కల్పించిన ప్పుడు మాత్రమే తన సామాజిక వర్గానికి న్యాయం చేసుకోగలమని ఆయన తెలిపారు. బీసీ సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రాబోయే ఎన్నికల్లో బీసీలకు నెల్లూరు జిల్లాలో సముచిత స్థానం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలు అత్యధికంగా ఉన్న నెల్లూరు పార్లమెంట్ స్థానం ఖచ్చితంగా గెలుస్తుందని, ఆయన తెలిపారు.

## కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద జెఎసి నేతలు నిరసన

**కావలి రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎపి జెఎసి ఆధ్వర్యంలో ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగులు నల్లరిబ్బన్లతో నిరసనలు తెలిపారు. డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపి జెఎసి చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ మంగళవారం చలో నెల్లూరుకు ఉద్యోగులు పిలుపునివ్వడం జరిగిందన్నారు. నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులు పెద్దఎత్తున ఈ ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సభ్యులు ప్రమీల, మాల్యాద్రి, రాజశేఖర్, పద్మజ, రఫి తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




**ఆత్మకూరు ,ఫిబ్రవరి19, ప్రభాతవార్త :** మండలంలోని మురగళ్ళలో సోమవారం త్రైత సిద్ధాంత ఇందూజ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి పొదలకూరు కమిటీ అధ్యక్షుడు పెంచల నరసయ్య త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మాఘమాసం శుక్ల చతుర్ధశి నాడు శివరాత్రిగా నిర్ణయించారని పూర్వం నారాకార పరమాత్మకు గుర్తుగా గర్భ గుడి అవసరం లేని నిరాకార పరమాత్మను ఈశ్వర లింగంగా చూపించారనానుఉ. మాఘపూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేసు ఒదని, సాకార భగవంతుడికి గర్భగుడి ఉంటుందని సప్తనాడి కేంద్రాలు గోపురంలోని 7ద్వారాలుగా ఉన్నవి అవి రథసప్తమి పండుగను తెలియజేస్తుంది. దేవాలయాలు సగుణోపాసన, నిర్గుణోపాసన వ్యత్యాసాలను తెలియ పరుస్తున్నావని, కావున మాఘమాసంలో సగుణ, నిర్గుణ పూజల విశేషతను తెలుసుకోవడం వలన ధర్మము లేవో, అధర్మవులేవో తెలుసుకోగలిగే విచక్షణకు అవకాశం ఉందన్నారు. రథసప్తమి మానవదేహహంలోని సప్త నాడీకాపంద్రాల విధానానికి సూచనల అని తెలిపారు. ఈకార్యక్రమంలో కొండయ్య, కృష్ణయ్య, గాయత్రి, ఉష, నరసారెడ్డి, భాగ్యమ్మ, పెంచలస్వామి, కార్తీక్, గోపి, నాగేంద్ర, అభినయ్య, కిరణ్, అంకయ్య, పద్మమ్మ, హరి, రేణుక, సరోజనమ్మ, సుధాకరాచారి, శేషాద్రి , ఇ.పెంచలయ్య, పృద్వి, స్వాతి పాల్గొన్నారు.

## నేడు నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి 89వ జయంతి వేడుకలు

**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి 89వ జయంతి వేడుకలను ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్ నందు నె ల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తా యని సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పీసీసీ సభ్యులు, తలారి బాలసుధాకర్ తెలిపారు. ఈ సంద ర్భంగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు, సుధీర్ఘంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నృత్య కళానిలయాన్ని పునఃప్రారంభించిన బియంఆర్, ప్రతాప్‌రెడ్డి



**కావలి రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** కావలి తుఫాన్‌నగర్ శివాలయం వీధిలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర కుమార్తె నాట్యమయూరి గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య కళానిలయాన్ని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ నృత్య కళానిలయం నృత్య శిక్షకురాలు లిఖిత ఎక్కువ మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మంచి ప్రయోజకులుగా తీరిదిద్దాలంటే శాశ్వత భవనం నిర్మించేందుకు ఎంపి నిధుల నుండి ఆర్థిక సహాయం చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ నృత్య కళా భవనం నిర్మించేందుకు స్థలం మంజూరుకు నా వంతు సహకార అందిస్తానని తెలిపారు. లిఖిత మాట్లాడుతూ నా ఆరోగ్య సమస్యల్లో సహాయ సహకారాలు అందించిన ఎంపి బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసి అలరించిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, బి.రఘుకుమార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, పి.జానకిరాం, జి.కళ్యాణి, యం.అజిత్‌బాబు, యం.వి.ప్రసాదరావు, ఖాదర్‌బాషా, ఎన్.శివప్రసాద్‌రెడ్డి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో ప్రజారంజకం



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబునాయుడు ప్రజా అభ్యున్నతికి ప్రవేశపెట్టిన మినీమేనిఫెస్టో ప్రజారంజకంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. సోమవారం నగరంలోని 9, 10 డివిజన్లలో బాబుష్యూరిటీ- భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యం అవుతుందన్నాడు. గత ఐదేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం విస్మరించిందని విమర్శించాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి నన్ను గెలిపించాలని ఆయన కోరాడు. స్వచ్ఛమైన నెల్లూరు కావాలంటే మీలాంటి పరిపాలన అవసరమని ప్రజలు చెప్పడం ఎంతో సంతోషకంగా ఉందన్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తానే నగరంలో మిగిలిన పనులన్నింటినీ పూర్తిచేస్తానని ఆయన హామీఇచ్చాడు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వితంతు పింఛన్లు తొలగించడం బాధాకరం



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త- వైద్యం** వైసీపీ ప్రభుత్వం వితంతువు పింఛన్లు సైతం తొలగించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం నగరంలోని 43వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని, టీడీపీ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజనులో ఏ ప్రాంతానికి వెళ్ళినా బాధలు, కష్టాలు, కన్నీళ్ళు తప్ప ఈ ప్రభుత్వం వల్ల ఏ మాత్రం ఉపయోగంలేదని అందరు బాధపడుతున్నారని చెపుతురన్నారు. టీడీపీ ప్రభుత్వానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు. పేదలందరీ సమస్యలు తీర్చేందుకు నారాయణని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే కష్టాలు తీరతాయన్నారు. ఈ కార్యక్రమంలో గునుకుల విజయలక్ష్మి, మొహమ్మద్ జాఫర్‌షరీఫ్, సయ్యద్‌ఉస్మాన్, శ్రీదేవి, జావీద్, ముజాహిద్, హఫీజ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ నర్సింగ్ కళాశాల వార్షికోత్సవం



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ వైద్య మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆడిటోరి యంలో నారాయణ నర్సింగు కళాశాల 19వ వార్షికోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి పాల్గొని, జ్యోతిప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ సాటిమనిషి పట్ల ప్రేమ, దయ, సహనంతో ఒక ఔషదంలా నర్సులు విధులు నిర్వర్తిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. నర్సింగ్ విద్య పూర్తిచేసిన వారికి ఎన్నో రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలన్నాడు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం నర్సులు అందిస్తున్నసేవలు వెలకట్టలేవన్నాడు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ వనజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఉండాలంటే చక్కటి వాతావరణం అవసరమని, అందుకు తగ్గట్టే నారాయణ నర్సింగ్ కళాశాలలోని వసతులు, సదుపాయాలు ఉన్నాయన్నారు. నారాయణ నర్సింగు కళాశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవి మమత, నారాయణ వైద్య విద్యాసంస్థల ఆపరేషన్స్ హెడ్ రామారావు, ఏజిఎం చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సేవా సారధులకు సలాం - ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త** : కరోనాలాంటి విపత్కర పరిస్థితులు , వర్షాలు, వరదలు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను నిరంతరం అందజేసిన వాలం టీర్లు సేవా సారధులని వారికి సలాం చేస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు లోని శ్రీధర్‌గార్డెన్స్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమా న్నివరుసగా నాల్గవ సంవత్సరం నిర్వహించడంతో కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఎటువంటి అవినీతికి తావులేకుండా అందజేయడంలో భాగస్వాములైన వాలంటీర్లను ఇలా సత్కరించడం ఆనందంగా ఉందనా న్నరు. జగనన్న ఏర్పాటు చేసిన ఇలాంటి వ్యవస్థతో ప్రజలందరికి ప్రభుత్వ పాలన, సంక్షేమం గడప ముంగిటకే చేరిందని, గ్రామీణ ప్రాంతాల్లో వాలంటీర్లు అత్యుత్తమ సేవలందిస్తుండడంతోనే తాము సైతం అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందజేయగలుగుతున్నామన్నారు. మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ అందజేస్తున్న సేవలను చూసి పక్క రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు ఆయా ప్రభు త్వాలు సన్నద్ధమవుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న పోటీ పరీక్షల్లో వాలంటీర్లు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, వచ్చే సంవత్సరం ఇప్పుడున్న వాలంటీర్లతో చాలామంది ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని వాలంటీర్లందరి సహకారంతో ఇప్పటికే సమస్య నమోదు పుస్తకం ద్వారా ప్రతి ఇంట్లో సమస్యలను తెలుసుకోవడం జరిగిందని , ప్రజా సమస్యలను అభివృద్ధిని మరింత వేగంగా చేసేందుకు ఎం.వి.ఆర్ ఆమోద్ (ఎంవిఆర్ ఆత్మకూరు మోడల్ ఆఫ్ డెవలపింగ్ హోలిస్టికల్లి)ఏర్పాటు చేశామన్నారు. సోమవారం జరిగిన వాలంటీర్ల అభినందన సభలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎంవిఆర్ ఆమోద్ విధి విధానాల గురించి పవర్‌పాయింట్‌లో ప్రజంటేషన్ ద్వారా వాలంటీర్లకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తెలుపుతున్న సమస్యలను ఎంవిఆర్ ఆమోద్ ద్వారా తెలియజేస్తే వెంటనే తమకు సమాచారం తెలుస్తుందని ఆసమాచారాన్ని సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కరించవచ్చని వాలంటీర్లు ఎంవిఆర్ ఆమోద్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రైతులకు సాగునీరందించిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిదే



**కావలి రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** రైతన్నలకు సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో సోమవారం వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. అనంతరం సియం సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు 7 లక్షల 70 వేల రూపాయలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రైతన్నలు కరెంటు వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సియం జగన్మోహన్‌రెడ్డి పాలనలో 16 ట్రాన్స్‌ఫారాలు అందించి రైతులు నష్టపోకుండా నీటిని కూడా అందిస్తామని తెలిపారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. కావలి నియోజకవర్గంలోని రైతులకు అండగా వుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, సర్పంచ్ దేవరపల్లి రాధిక, వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలు నిర్మిస్తా..కార్పొరేట్ విద్యనందిస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నగరంలోని ప్రతి డివిజనులో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటుచేసి, నిరుపేద విద్యా ర్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తానని టీ డీపీ మాజీమంత్రి పొంగూరు నారాయణ వెల్లడించాడు. సోమవారం నగరంలోని 48వ డివిజనులో బాబుష్యూరిటీ -భవి ష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఇద్దరు మహిళలకు తనసొంత నిధులను వెచ్చించి రెండు కుట్టుమిషన్లు అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలే ముందుకువచ్చి పేదలను గుర్తించి, నిరుపేదలను ఆర్థికాభివృద్ధికి వారికి ఏమికావాలో ఆయా వృత్తులకు సంబంధించిన పరిక రాలను అందించాలన్నాడు. 28వ డివిజన్లో నివసిస్తున్న నిరుపేదలందరి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ప్రత్యేక దృష్టిసారిస్తానన్నాడు. ఈ ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన నాగిశెట్టి



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం** గతంలో 2వ డివిజను, గుడిపల్లిపాడు గ్రామానికి 3సార్లు సర్పంచ్‌గా పనిచేసిన నాగిశెట్టి బాబురావు, సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరాడు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ జనసేనల ప్రభంజనం ఖాయమనే దానికి సంకేతాలే ఈ చేరికలన్నాడు.

## ఆరోగ్య శ్రీ 25 లక్షలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే

### ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీకార్డు 5 లక్షల నుండి 25 లక్షలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన ఆరోగ్య శ్రీ డిజిటల్ కార్డులు పంపిణీ,వాలింటర్లకు సన్మానం చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అణుగుణంగా ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి వ్యవహారిస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాలలో సైతం వైద్యం చేయించుకునే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య శ్రీ కార్డును ఏర్పాటు చేశారని భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగాకొత్తప్యూచర్లతో కోటి 43 లక్షల కుటుంబాలకు ఆరోగ్య శ్రీ స్మార్టు కార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 7 లక్షల 57 వేల 754 ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేద ప్రజలు కార్పోరేట్ వైద్యశాలలకు వెళితే వారి వద్ద డబ్బులు గుంజుకొని వారికి మృతదేహాలను అప్పగిస్తున్నారు.ఈ విషయాలన్ని గమనించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆరోగ్య శ్రీ పథకానికి పెద్ద పీట వేశారు.జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఇక వాలింటర్లకు 4 వ సంవత్సరం అవార్డులు పంపిణి కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 9 సంవత్సరాలు,కొత్త రాష్ట్రంలో 5 సంవత్సరాలు పరిపాలన సాగించిన చంద్రబాబునాయుడు హామిలు ఇవ్వడం వాటిల్ని వమ్ము చేసి ప్రజల్ని మోసం చేశారని విమర్శించారు. ఇతర రాష్ట్రాలలో కూడా సచివాలయా వ్యవస్థ, వాలింటరీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. వాలింటర్లకు సేవా వజ్ర,సేవరత్న,సేవా మిత్ర అవార్డులు వాలింటర్లకు అందచేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు.వాలింటర్ల సేవలు అభినందనీయమని అన్నారు.మన నియోజకవర్గంలో 5 మందికి సేవా వజ్ర,25 మందికి సేవారత్నం,వెయ్యిమందికి సేవామిత్ర అవార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. వాలింటర్ల సేవలు అభినందనీయమని అన్నారు.అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళీ మాట్లాడుతు తెల్లవారకముందే నిద్రలేపి పక్కపైనే పెన్షన్ ఇచ్చి వాలింటర్లందరికి వందనం అభివందనమని అన్నారు. జగనన్న ఆశయసాధన కోసం, ఎమ్మెల్యే ప్రసనన్న అడుగు జాడలలో నడుస్తు ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న వాలింటర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు. గత ప్రభుత్వం హయాంలో వృద్దులు పెన్షన్లకోసం పడిగాపులుకాస్తు పంచాయితీ కార్యాలయం చుట్టు తిరిగే వారు.కాని జగనన్న హయాంలో ఇండ్ల వద్దకే పెన్షన్ తెచ్చి ఇస్తున్నారు.ఇక ఆరోగ్య శ్రీకార్డు 5 లక్షల నుండి 25 లక్షలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కిందని అన్నారు.ఈ సందర్భంగా వాలింటర్లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, మైనార్టీనాయకులు షేక్. అల్లాబక్షు, కమీషనర్ రమణబాబు, ఎంపిడిఒ విజయలక్ష్మీ, తహసిల్దారు,కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్.షాహుల్,షేక్ .షకిలాబేగం, యానాదిరెడ్డి , పఠాన్ నస్రీన్,మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా, కౌన్సిలర్ రహమత్‌భాషా, రెడ్డిపాళెం సర్పంచ్ పత్తిపాటి రమణారెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, కంతా అనంతమ్మ, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, రేబాల సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ, లఘుంతోటి మస్తానయ్య, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,డాక్టర్ అల్లాబక్షు, కోడూరు మధుసూదన్‌రెడ్డి,కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, బట్టా విల్సన్, రేబాల నాయకులు సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, హరి ప్రసాద్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి,జొన్నవాడ నాయకులు పిల్లిళ్ల మురళీ, పలువురు వైసిపి నాయకులు, అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అండ్ మోనెటరింగ్ కమీటి సభ్యురాలుగా ప్రవల్లిక



**బుచ్చి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** జిల్లా విజిలెన్స్ అండ్ మోనెటరింగ్ కమీటి,ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కమీటి సభ్యురా లుగా బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన బట్టా ప్రవల్లికను నియమిస్తు ఆర్డర్ కాపీని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆమెకు అందజేశారు. పుష్పగుచ్ఛంఇచ్చి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కూడా ప్రవల్లిను అభినందించారు. ఈ సందర్భంగా ప్రవల్లిక మాట్లాడుతు తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులున్నారు.

## ఉదయగిరిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**ఉదయగిరి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని డిలార్ బావి వీధిలోని,షబ్బీర్‌కాలనీ, దేవలాల గడ్డ,తుఫాన్‌నగర్,పలు ప్రాంతాల్లో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు.ఉదయగిరిలో నీటి సమస్య ఎక్కువగా ఉంటుందని తెలుసుకున్న ఆయన వేసవికాలంలో సాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని,అవసరమైతే తన సొంతనిధులు వ్యచ్చించి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తామని హామీఇచ్చారు.మురుగుకాలువల సమస్యపై స్పందించిన ఆయన తగిన విధంగా నిధులు కేటాయించి శాశ్వత ప్రాతిపదికన మురుగుకాలువలను విశాలంగా మార్చి ఉదయగిరిలో మురుగు కాలువల సమస్యను తీర్చడానికి పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు.ప్రజలతో మమేకమై కొన్నిచోట్ల ఆయన మాటామంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆపరేట్ మెంబర్ గాజుల తాజుద్దీన్,మండల వైసీపీ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,దస్తగిరి అహ్మద్,మండల మెంబర్ సుబాని,ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో ఎథిక్స్‌పై అవగాహన సదస్సు



**నెల్లూరు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ మెడికల్ కళాశాలలోని గ్రేస్ లెక్చర్ గ్యాలరీలో పోస్టుగ్రాడ్యుయేట్స్, ఇంటర్న్‌లకు మెడికల్ ఎథిక్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ మెడికల్‌హ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీసభ్యుడు డాక్టర్ రాయపు రమేష్‌బాబు విచ్చేశాడు. ఈ సందర్భంగా ఆయన మెడికల్ ఎథిక్స్‌పై అవగాహన అంశంపై ప్రసంగించాడు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసులురెడ్డి, నారాయణ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డిలు వైద్య వృత్తిలో నైతిక విలువ లను గురించి విద్యార్థులకు తెలియచేశారు. వైద్యులు, వైద్య విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రావూస్‌లో ఘనంగా "హోరిజోన్ మీటింగ్ ఆఫ్‌మైండ్స్" సదస్సు




**నెల్లూరు,ఫిబ్రవరి19 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రావూస్ డ్రిగీ కళాశాలలో సోమవారం విద్యాసంస్థల యాజమాన్యం బిగెస్ట్ మేనేజ్‌మెంట్ టాక్-2024ను ఘనంగా నిర్వహించింది. ఇందులో భాగంగా హోరిజోన్ మీటింగ్ ఆఫ్ మైండ్ సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో విద్యను పూర్తిచేసుకున్న వీదేశీయులు అలెక్స్‌పిసేల్, కాసెయ్‌వాసేర్, లుకాస్ బాటెన్, బ్రెయిన్ ట్వీడ్,దేవి డ్క్వాయివర్,తోపాటూ దేశంలోని ప్రముకులైన భార్గవ్‌గౌనీ, అంకితా శ్రీనివాస్, సాయి నికిలేష్,విడ్‌సే లు వక్తలుగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. విద్యను పూర్తి చేసుకున్న అనంతరం ఇతర దేశాల్లో ని వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలు, వాటిని అందిపుచ్చుకోవటం, వాటి కోసం తీసుకోవాల్సిన చర్యలు తదితర వాటిని వివరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థులు చదువులు పూర్తిచేసుకున్న అనంతరం అన్నీ రంగాల్లో రాణించాలని, స్థిరపడి అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి సదస్సులు నిర్వహించటం జరిగిందన్నారు. విద్యను పూర్తి చేసుకన్న అనంతరం ఇతర దేశాల్లో కూడా సివిల్ ఇంజనీరింగ్, హ్యూమన్ రిసోర్సు, కుటుంబ వ్యాపారాలు, టెక్నికల్ రంగాలు ఇలా చాలా వాటిలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. తాము ఇస్తున్న ఉత్త మ శిక్షణ ద్వారా తమ విద్యార్థులు అన్నీ రంగాల్లో ఉత్తమంగా నిలుస్తున్నారి తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివసంకేత్ మాట్లాడుతు విద్యార్థుల భవిష్యత్‌కోసం తాము నిర్వహించిన ఈ హోరిజోన్ సదస్సులకు ఇతర దేశాలనుండి కూడా వక్తలు పాల్గొని వారి వారి సందేశాలను అందించటం సంతోషదాయకమన్నారు. తమ సదస్సులో పాల్గొనేందుకు ఇంతదూరం వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల అభ్యునతి కోసం ఇటువంటి సదస్సులను రానున్న రోజుల్లో అనేకం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. విద్యాసంస్థల సీఈఓ ఎన్.శివారెడ్డి మాట్లాడుతు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓడ్చి ఇటువంటి సదస్సులను జిల్లాలోనే ప్రప్రధమంగా నిర్వహించటం రావూస్ విద్యాసంస్థలకే దక్కిందన్నారు. విద్యార్లుఉ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్య క్రమంలో డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులను ఆలయ ప్రవేశం కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోండి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** గ్రామంలోని ఓ సామాజిక వర్గానికి చెందిన వారు తమకు ఆలయ ప్రవేశం లేకుండా అడ్డుకుంటున్నారని తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని ఆలయ ప్రవేశం కల్పించాలని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం వేదనపర్తి గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుల సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం వేదనపర్తి గ్రామానికి చెందిన తురక అంకయ్య మరికొందరు పల్లాల శ్రీనివాసులుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. తమ గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కోదండ రామస్వామి ఆలయం మరమ్మత్తులు గురి కావడంతో గ్రామంలోని అగ్ర వర్ణాల వారు మరమ్మత్తులు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఆలయానికి నాలుగు లక్షల రూపాయలు విరాళం ఇవ్వాలని కోరారు. దానికి అంగీకరించిన వడ్డెర కులస్తులు అయినా తాము మొదట విడతగా లక్ష రూపాయలు విరాళం ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. కానీ లక్ష రూపాయలు విరాళం తీసుకునేందుకు అగ్రవర్ణాల వారు విముకుత వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వారే ఆలయాన్ని పున:ర్నిర్మించి పున:ప్రారంభించారు. ఈ నేపథ్యంలో 4 లక్షల రూపాయలు చెల్లించలేదని కారణంతో వడ్డెర కులస్తులైన తమకు ఆలయ ప్రవేశానికి అనర్హులుగా ప్రకటించి ఆలయంలో కులస్తులైన తమకు ఆలయ ప్రవేశానికి అనర్హులుగా ప్రకటించి ఆలయంలో జరిగేటువంటి పూజ, ఉభయాలు, తదితర కార్యక్రమాలకు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కావున తమకు ఆలయ ప్రవేశం కల్పించాలంటూ వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు, మనం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత సంయుక్తంగా మాట్లాడుతూ కుల వివక్షతో అగ్రవర్ణాల్లో వడ్డెరలను ఆలయ ప్రవేశానికి నిషేధించడం ఆటవిక చర్యగా పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధ హక్కులను అగ్రవర్ణాలు కాలరాయడం సరికాదన్నారు. వడ్డెరలను ఆలయం నిషేధం చేసి, కుల వివక్షతకు మానసిక వేదనకు, భయాభ్రాంతులకు గురి చేయడం ఎంత మాత్రం తగదని అన్నారు. ఎందుకు కారణమైన గ్రామంలోని అగ్రవర్ణాల వారిపై విచారణ జరిపి తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వడ్డెర కులస్తులను ఆలయ ప్రవేశం కల్పించి ఉభయాంజనేయ నిర్వహించే హక్కును ఇప్పించాల్సిందిగా ఆయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.